క్లుప్తంగా

బీటీరోడ్డు పనులు ప్రారంభం



ఖానాపురం : మండలంలోని అయోధ్యనగర్ నుంచి రాజుపేట వరకు చేపట్టిన బీటీ రోడ్డు పనులను వైస్ ఎంపీపీ రామసహాయం ఉమా రాణి, సర్పంచ్ జర్పుల అశోక్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూస లింగమూర్తి, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వనభోజనాలకు తరలిన గ్రామస్తులు

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామస్తులు గురువారం వనభోజనాలకు తరలి వెళ్లారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి వనభోజనాలు ఎంతో ఉపయోగపడతాయని ప్రజల్లో నమ్మకం.. ఆషాడ మాసంలో మొత్తం కుటుంబ సభ్యులతో కలిసి వనాల్లోకి వెళ్లి సామూహికంగా భోజనాలు చేసి ఇళ్లకు చేరుకుంటారు. వనభోజనాల వద్ద రైతు కుటుంబాలు వర్షాలు బాగా కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని వన దేవతలకు మొక్కులు చెల్లిస్తారు.

నోట్‌బుక్స్ పంపిణీ



చెన్నారావుపేట : మండలంలోని లింగాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం యూనిఫాం, నోట్‌బుక్స్‌ను సర్పంచ్ తప్పెట రమేష్, మండల నోడల్ ఆఫీసర్, పాఠశాల హెచ్ఎం మోహన్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఎస్ఎంసీ చైర్మన్ తాళ్లపెల్లి స్వామి, ఉపాధ్యాయులు సురేష్, రమణయ్య, ఇంద్రకర్ణాకర్‌రెడ్డి, కుమారస్వామి, పరమేశ్వర్, జయశ్రీ, రాజసులోచన పాల్గొన్నారు.

చదువులో రాణించాలి

పర్వతగిరి : మండలంలోని కల్లెడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గురువారం నోట్ బుక్స్, పెన్నులు అందించారు. ప్రధానోపాధ్యాయుడు సురేందర్, ఉపాధ్యాయులు నిరంజన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సుల తనిఖీ



వర్ధన్నపేట : మండలంలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద గురువారం వర్ధన్నపేట రెండో ఎస్సై మంగ ఆధ్వర్యంలో స్కూల్ బస్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించారు. బస్సుల్లో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం సరిగా ఉందా.. లేదా అని పరిశీలించారు. డ్రైవర్లకు తగు సూచనలు చేశారు. మంగ మాట్లాడుతూ బస్సులను అతి వేగంగా నడుపవద్దని, పరిమితికి మించి విద్యార్థులను బస్సుల్లో తరలించవద్దన్నారు. నిబంధనలు తప్పకుండా పాటించాలని లేని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

కమిటీల ఎన్నిక

వర్ధన్నపేట : మండలంలోని రామవరం, దివిటిపల్లి, బండౌతపురం, అంబేడ్కర్‌నగర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీలను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య తెలిపారు. రామవరం కమిటీ అధ్యక్షుడిగా చిలుముల్ల ఏలియా, దివిటిపల్లి గ్రామ అధ్యక్షుడిగా దుబ్బ రమేష్, బండౌతపురం అధ్యక్షుడిగా మరుపట్ల విజయ్, అంబేడ్కర్ నగర్ అధ్యక్షుడిగా ఇల్లందుల ఇళయరాజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నివాళి

నర్సంపేట : స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ వేత్త బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. డివిజన్ ఎస్సీ కమిటీ అధ్యక్షులు, బాధ్యులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : దేశ తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని మండలకేంద్రంలో గురువారం నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పించారు.

పరామర్శ

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ కార్యదర్శి ఉప్పరి నర్సింహస్వామి తండ్రి సమ్మయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా సమ్మయ్య మృతదేహంపై మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నర్సంపేట రూరల్: దీక్ష వద్ద మాట్లాడుతున్న కొడారి కుమారస్వామి



దుగ్గొండి: మండల పరిషత్ కార్యాలయం ఎదుట..



సమస్యలు పరిష్కరించాలి

జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆయా మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట దీక్ష నిర్వహించారు. జీపీ కార్మికుల దీక్షకు సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత, కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించాలని, పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



నెక్కొండ: నిరవధిక సమ్మెలో పాల్గొన్న మల్టీపర్పస్ వర్కర్లు, సీఐటీయూ నాయకులు



చెన్నారావుపేట: సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు



ఖానాపురం: మాట్లాడుతున్న యాకయ్య



సంగెం: సమ్మెలో పాల్గొన్న కారోబార్లు, సిబ్బంది

గిరిజనుల చూపు.. కాంగ్రెస్ వైపు

ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి

నెక్కొండ : అన్ని వర్గాలతోపాటు గిరిజనులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అమీన్‌పేట, రామన్నకుంట(ఆర్‌కే) తండా, టీకులకుంట(టీకే) తండా జీపీలలో బుధవారం రాత్రి హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి, మహిళలు దొంతికి మంగళ హారతులతో పాద సంఘీభావం తెలిపారు. ఆయా తండాలకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు దొంతి సమక్షంలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వచ్చే నాలుగు నెలలు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేకూరే సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు ఆయన



పాదయాత్రలో పాల్గొన్న దొంతి మాధవరెడ్డి

వివరించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, ఓబీసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒర్సు తిరుపతి, రాచకొండ రఘు, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గై లక్ష్మణ్, నాయకులు ఈదునూరి సాయికృష్ణ, బండి హరీష్, సింగం ప్రశాంత్, బండి శివకుమార్, బక్కి నరేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

రాయపర్తి : మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన ఆరెల్లి అశోక్ ఇటీవల మృతిచెందాడు. కాగా బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకులు, సర్పంచ్ ఆధ్వర్యంలో గురువారం ఆర్థికసాయం అందజేశారు.

నేడు సర్వసభ్య సమావేశం

సంగెం : మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కళావతి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు ప్రకటనలో తెలిపారు. నేడు(శుక్రవారం) మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి ఆయా శాఖల అధికారులు సమగ్ర నివేదికతో, సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

మరుగుదొడ్డి రేకులు, తలుపుల చోరీ

చెన్నారావుపేట : మండలంలోని పుల్లయ్యబోడు తండా ప్రాథమిక పాఠశాల మరుగుదొడ్డి రేకులు, తలుపులు అపహరణకు గురైన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. విద్యార్థులకు ఉపాధ్యాయుల సౌకర్యార్థం ప్రభుత్వం మరుగుదొడ్డి, మూత్రశాలలను ఏర్పాటు చేసింది. కాగా ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు గోడలు పగులగొట్టి రేకులు, వెంటిలేటర్లు, తలుపులు అపహరించినట్లు తెలిపారు. అంతేకాకుండా అపరిచితులకు అడ్డాగా మారిందని ఉపాధ్యాయురాలు మంజుల, అంగన్‌వాడీ టీచర్ రమ ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం తాగి సీసాలు అక్కడే పగులగొట్టి వెళ్తున్నారని అన్నారు. సర్పంచ్ సమ్మునాయక్‌కు తెలిపామని, పరిశీలిస్తామని చెప్పినట్లు వెల్లడించారు.



కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నర్సంపేట : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను ప్రజల దరికి చేర్చాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ అన్నారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని 161, 162, 133 బూత్‌లలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై కరపత్రాలను ఇంటింటికి అందిస్తూ ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి మద్దతు తెలపాలని ప్రపంచ దేశాలు కోరడమే కాకుండా, నరేంద్రమోదీని ప్రపంచ దేశాల బాస్‌గా భావించి మోదీ అడుగు జాడల్లో నడవాలని కోరుకుంటున్నారని తెలిపారు. బీజేపీ కార్యదర్శి కొంపెల్లి రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్యాల సమ్మయ్య, యువ మోర్చా అధ్యక్షుడు గూడూరు సందీప్, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ కూనమల్ల పృథ్వీ, వల్లజీ నరేందర్, వెంగల సురేష్, సీనియర్ నాయకులు చిన్న రవీందర్‌సింగ్, శివాంజన్‌సింగ్, ఠాకూర్ చందు సింగ్, నల్ల సోమన్న, పద్మ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో పనులు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్..

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాటర్, విద్యుత్ పనులు ప్రారంభమయ్యాయి. కాగా పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలతో వైద్యసిబ్బంది, రోగులు ఇబ్బందులు పడుతుండటంతో 'సమస్యల వలయంలో ఆరోగ్యకేంద్రం' అనే శీర్షికన సోమవారం సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ ఆదేశాలతో గురువారం పనులు ప్రారంభించారు. పాత మోటర్ పనిచేయక పోవడంతో దానిని తొలగించి నూతన మోటార్ ఏర్పాటు చేశారు. అలాగే ట్యాంక్, పైపులైన్ పనులు, డ్రెయినేజీ పనులు చేపట్టారు. విద్యుత్ సమస్యలు లేకుండా పరిశీలించి పూర్తి చేస్తామని ఏఈ తెలిపారు. దీంతో వైద్యబృందం సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరోజ, సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్సులు స్వరూపరాణి, హేమలత, సాంబలక్ష్మి తదితరులు ఉన్నారు.



మోటార్ ఏర్పాటు చేయిస్తున్న ఏఈ రత్నాకర్

'బీసీ మహిళపై అవిశ్వాసం సరికాదు'

ఆత్మకూరు : గీసుకొండ ఎంపీపీ బీమగాని సౌజన్య బీసీ మహిళ కావడం వల్లే అవిశ్వాస తీర్మానం పెట్టారని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు అన్నారు.మండలకేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు కావాలనే సౌజన్యపై అవిశ్వాసం పెట్టారన్నారు. గతంలో కూడా ఇదే విధంగా అధికారంతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతారన్నారు.

గిరిజన రైతుల కల సాకారం

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి: గిరిజన రైతుల మూడు దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లి, గోవిందాపూర్, కొండాపూర్ గ్రామాల్లో నర్సంపేట ఎఫ్ఆర్ఓ రమేష్‌తో కలిసి లబ్ధిదారులకు గురువారం అటవీ హక్కుపత్రాలను అందించారు. ముందుగా ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులు, బతుకమ్మలు, బోనాలతో పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 906 మంది పోడు రైతులకు 2,662 ఎకరాలకు సంబంధించిన అటవీ హక్కుపత్రాలు అందించినట్లు తెలిపారు. హక్కుపత్రాలు పొందిన గిరిజన రైతులకు రైతుబంధు డబ్బులను ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. రైతులు పంచాయతీ, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి బ్యాంకు ఖాతాల వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. గిరిజనేతరులకు అటవీ హక్కుపత్రాలు అందించేందుకు సీఎం కేసీఆర్ ప్రణాళికతో ముందుకు పోతున్నారని తెలిపాడు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులు బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు.



అటవీ హక్కుపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

హరితహారంలో భాగస్వాములు కావాలి

హరితహారంలో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. 9వ విడత హరితహారంలో భాగంగా కొండాపూర్ గ్రామంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం ఇంటింటికీ ఐదు చొప్పున మొక్కలను పంపిణీ చేశారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఊడుగుల సునీత, పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి మోహన్‌రావు, తహసీల్దార్ దూలం మంజుల, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంపీఓ కూచన ప్రకాశ్, సర్పంచ్‌లు బానోత్ ఫూల్‌సింగ్, కరివేదుల వెంకట్‌రెడ్డి, గూబ తిరుపతమ్మ, ఎంపీటీసీ సపావట్ దేవ్‌సింగ్, ఆర్ఓఎఫ్ఆర్ కమిటీ చైర్మన్లు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బెల్టుషాపులపై దాడులు

వర్ధన్నపేట : వర్ధన్నపేటతోపాటు మండలంలోని ల్యాబర్తి గ్రామంలో గురువారం పోలీసులు బెల్టుషాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించి ఇద్దరి నుంచి అక్రమంగా విక్రయిస్తున్న మద్యంను స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు రెండో ఎస్సై మంగ తెలిపారు. హెడ్‌కానిస్టేబల్ పి.బుచ్చయ్య ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు బుచ్చిరాజు, అశోక్ ల్యాబర్తి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తూ పక్కా సమాచారంతో బూడిద రమేష్ ఇంటి వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా రూ. 4,410 విలువగల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా వర్ధన్నపేట పట్టణంలోని పిరంగిగడ్డ ప్రాంతంలో పాడిశెట్టి గిరి ఇంటి వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా రూ.11,440 విలువగల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసులు నమోదు చేయడం జరిగిందని రెండో ఎస్సై మంగ వివరించారు.

'విభజన హామీలు అమలు చేయని మోదీ'

నర్సంపేట : విభజన హామీలు అమలు చేయని నరేంద్రమోదీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్‌అన్నారు. నర్సంపేటలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏకశిల పార్క్ వద్ద నేడు తలపెట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈధర్నాకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొంటారని అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గడ్డం యాకయ్య, మియాపురం గోవర్ధన్, కవితతో పాటు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పంజాల రమేశ్

మెడికల్ కళాశాల.. విద్యార్థులకు వరం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు



నర్సంపేట రూరల్: రామవరంలో సర్పంచ్ రవి..



దుగ్గొండి: మాట్లాడుతున్న ఆకుల శ్రీనివాస్

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

దుగ్గొండి : నర్సంపేటలో మెడికల్ కళాశాల గ్రామీణ పేద విద్యార్థులకు వరమని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మెడికల్ కళాశాల మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని గిర్నిబావిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, సుకినె రాజేశ్వర్‌రావు, వంగేటి అశోక్‌కుమార్, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, శానబోయిన రాజుకుమార్, శంకేషి కమలాకర్, మహిపాల్‌రెడ్డి, రాజు, పిండి కుమారస్వామి, రమేష్, రజినీకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల మైలురాయి

నర్సంపేట : నర్సంపేటలో మెడికల్ కాలేజీ మంజూరు కావడం హర్షనీయమని, ఓ మైలురాయి అని నర్సంపేట సిటిజన్స్ ఫోరం కన్వీనర్ పెండెం భాస్కర్ అన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో శాలువా, పూలబొకేతో ఘనంగా సన్మానించారు. నాయకులు కోదాడి గోపాలకృష్ణ, కోడెం శ్రీధర్, మోతె ఇంద్రసేనారెడ్డి, జీజుల సాగర్, రాయబోసు , రామునాయక్, కందిగోపాల్‌రెడ్డి, కామగోని శ్రీనివాస్, రాయిడి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభినందన ర్యాలీ

నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరు కావడం హర్షణీయమని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో అభినందన ర్యాలీ విద్యార్థుల చేపట్టారు. విద్యార్థి సంఘం నాయకులు భారత్ వినయ్, శ్రీకాంత్, ప్రమోద్, ప్రశాంత్, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ మంజూరు సంతోషకరం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని రామవరం గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిల చిత్రపటానికి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొడారి రవి గురువారం క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు విజేందర్, వార్డు సభ్యులు కిషన్, సుమలత, గ్రామస్తులు రజాక్, కుమారస్వామి, లింగయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో..

నెక్కొండ : నర్సంపేటకు నూతనంగా మెడికల్ కాలేజీ మంజూరు చేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో గురువారం సీఎం కేసీఆర్‌తో పాటు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలతో కూడిన చిత్రపటానికి వారు క్షీరాభిషకం చేశారు. కార్యక్రమంలో దీక్షకుంట సర్పంచ్ ఆలకుంట సురేందర్, నాయకులు గాదె భద్రయ్య, జుట్టుకొండ వేణుగోపాల్, తోట సాంబయ్య, మాదాసు రవి, బక్కి కుమారస్వామి, పరుపాటి ఇంద్రసేనారెడ్డి, బక్కి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చెన్నారావుపేట: టపాసులు కాల్చుతున్న నాయకులు



నెక్కొండలో..

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నల్లబెల్లి : నర్సంపేటకు మెడికల్ కాలేజీ మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిల చిత్రపటాలకు గురువారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీత, చెట్టుపల్లి మురళీధర్, ప్రవీణ్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లి : క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ సునీత

మెడికల్ కళాశాల మంజూరుపై హర్షం

చెన్నారావుపేట : నర్సంపేటలో మెడికల్ కళాశాల మంజూరుకు ఉత్తర్వులు రావడం పట్ల ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంది కృష్ణారెడ్డి, బుర్రి తిరుపతి, తూటి శ్రీనివాస్, సర్పంచ్ కుండె మల్లయ్య, ఎంపీ గఫ్ఫార్, మురహరి రవి, రాంరెడ్డి, కంది కృష్ణచైతన్య నాయకులు ఉన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరు కావడంతో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్ రావు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని శ్రీనివాస్ గౌడ్, వెంకట నర్సయ్య, ఆవెంకట్ రెడ్డి, బండి వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.